ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 03.07.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాజధాని హైదరాబాద్ ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటన పై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం వేసిన నిపుణుల కమిటీ ఈరోజు ఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తును ప్రారంభించింది.

3. పట్టణ, స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ప్రజల అవసరాలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి దోహద పడుతుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

4. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసుకు సంబంధించి విచారణకు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఈరోజు ఏసిబి ఎదుట హాజరయ్యారు.

**రేవంత్ రెడ్డి**

తెలంగాణ రాజధాని హైదరాబాద్ ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలో ఈరోజు మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్

డాక్యుమెంట్ ను డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నమన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని చెబుతూ ,, పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా... సంస్థలకు లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

PN

**EXPLOSION:**

సంగారెడ్డి జిల్లా, పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటన పై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం వేసిన నిపుణుల కమిటీ ఈరోజు ఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తును ప్రారంభించింది. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) శాస్త్రవేత్త డాక్టర్ బి.వెంకటేశ్వరరావు ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఈ బృందం ప్రమాదం జరగడానికి కారణాలపై అధ్యయనం చేస్తుంది. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి , నెల రోజుల్లో కమిటీ నివేదిక అందజేస్తుంది. ఈ ఘటనలో 40 మంది మరణించగా, 30 మంది గాయపడ్డారు. ఇంకా 9 మంది ఆచూకీ తెలియడం లేదని, వీరి కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పరితోష్ పంకజ్ తెలిపారు. మృతుల గుర్తింపు కోసం 95 శాతం డిఎన్ఏ నమూనా సేకరణ పూర్తైందని ఆయన చెప్పారు.

పిటిసి, సంగారెడ్డి

**ULBs – CONFERENCE:**

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు హర్యానా, మానేసర్ లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమొటివ్ టెక్నాలజీలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పట్టణ, స్థానిక సంస్థల ఛైర్ పర్సన్ ల మొదటి జాతీయ స్థాయి సమావేశాన్ని ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో "రాజ్యాంగ ప్రజాస్వామ్యం – దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర "

ఇతివృత్తంగా ఉంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓం బిర్లా... పట్టణ, స్థానిక సంస్థలు – ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభాల్లో ఒకటిగా ఉన్నాయని, ఈ సంస్థలను బలోపేతం చేయడం వల్ల ప్రజల అవసరాలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో సహాయపడుతుందని అన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

**బైట్ ... ఓం బిర్లా**

**NSD**
**DK ARUNA:**

రాష్ట్రంలో యూరియా కొరత గురించి అసత్య ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రైతులను తప్పుదారి పట్టిస్తోందని మహబూబ్ నగర్ బిజెపి ఎంపి డికె అరుణ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎరువుల సంక్షోభం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగిందని ఆరోపించారు. యూరియా కొరత ఉందనే వాదనలు త్రోసిపుచ్చుతూ... ప్రస్తుత రబీ సీజన్ కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన దాని కంటే ఎక్కువ యూరియా సరఫరా చేసిందని చెప్పారు. ఈ విషయంలో కేంద్రాన్ని నిందించడం అనైతికమని పేర్కొంటూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నానిస్తోందని అన్నారు.

**PN**
**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**KHARGE:**

తెలంగాణ కాంగ్రెస్ రేపు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ అధ్యక్షుల స్మారకోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, జిల్లా అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పోరేషన్ ఛైర్ పర్సన్ లతో సహా దాదాపు 40 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్

గౌడ్ తెలిపారు. సామాజిక న్యాయం, సమరభేరి అనే అంశంతో జరిగే ఈ సభలో ఖర్గే ప్రసంగిస్తారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేస్తారు.

**PN**

**పాలమూరు యూనివర్సిటీలో విద్యా కమిషన్ పర్యటన**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేసేందుకు విద్యా కమిషన్ - పని చేస్తుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ - ఆకునూరు మురళి చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో విద్యా కమిషన్ ఈరోజు పర్యటించింది. యూనివర్సిటీలో అధ్యాపకులు , విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి , వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ... మరో ఐదు విశ్వ విద్యాలయాల్లో విద్యా కమిషన్ త్వరలో పర్యటిస్తుందని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పన , ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు.

**Byte: ఆకునూరు మురళి**

**పిటిసి, మహబూబ్ నగర్**

**ACB:**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఈరోజు హైదరాబాద్ లోని అవినీతి నిరోధక శాఖ ఎదుట హాజరయ్యారు. బీఆర్ఎస్ హయాంలో పురపాలక, పట్టణాభివృద్ధి విభాగానికి ప్రత్యేక కార్యదర్శిగా ఉన్నప్పుడు ఈ కేసులో నగదు బదిలీ చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నందున ఆయన మూడవసారి ఏసిబి ఎదుట హాజరయ్యారు. అరవింద్ కుమార్ ప్రస్తుతం విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. క్యాబినెట్ అనుమతి లేకుండా నగదు బదిలీ చేసినందుకు ఏసిబి ఆయనపై కేసు నమోదు చేసింది. ఆయనను ఏసిబి అధికారులు ఈరోజ 6 గంటలకు

పైగా ప్రశ్నించారు. ఇదే కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావును ఏసిబి ఇప్పటికే ప్రశ్నించింది.

**PN**

**వనపర్తి జిల్లా**

బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా జ్ఞానవంతమైన సమాజ సాధనకు బాటలు వేస్తా రని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. ఈరోజు వనపర్తి జిల్లాలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సీతా దయాకర్ రెడ్డి... గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి అవ్వకూడదనీ, ప్రభుత్వం విద్యా శాఖ పై దృష్టి సారిస్తుందని అన్నారు.

**PTC, WPRTY**

**WEATHER:**

రాష్ట్రంలో అనేక చోట్ల తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది . ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని పేర్కొంది. పసుపు హెచ్చరిక జారీ చే సింది. అన్ని జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని కూడా సూచించింది.

**PN**

**IMD:**

రాష్ట్రంలో ఈ నెలలో వర్షపాతం సాధారణ కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. దేశ వ్యాప్తంగా కూడా సగటు వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు కావచ్చున పేర్కొంది. కాగా , రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురగ్గా

ఉన్నాయని, రేపు, ఎల్లుండి అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో నిన్న సగటు వర్షపాతం 2 సెంటీ మీటర్లుగా నమోదైంది. భారీ వర్షపాతం కోతకు గురైన జిల్లాల్లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు ప్రతిస్పందన మౌలిక సదుపాయాలు బలోపేతం చేయాలని ఐఎండి అధికారులకు సూచించింది.

**PN**

**CRICKET:**

బర్మింగ్‌హామ్‌లో భారత్ - ఇంగ్లాండ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్, రెండో రోజు ఆటలో భారత్ జట్టు నిలకడగా ఆడుతోంది. కడపటి వార్తలు అందే సరికి భారత్ 6 వికెట్లు కోల్పోయి 419 పరుగులు చేసింది. కెప్టెన్ శుభమన్ గిల్ అజేయ సెంచరీతో క్రీజ్ లో ఉన్నారు.

**NSD**

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd JULY, 2025**
**SDP:HR (Released at 16:26) PAGE NO: 01**

**EXPLOSION:** The expert committee constituted by Telangana government to investigate the explosion that occurred in a pharma factory at Pashamylaram in Sangareddy district began its investigation today. The Committee headed by Emeritus scientist at CSIR-IICT, B Venkateswar Rao visited the factory site and made detail investigation to ascertain the causes and establish the sequence of events that led to the explosion. Meanwhile, the Sangareddy District Collector Praveena said 18 bodies have been identified and handed over to the families out of 40 died in the incident. As many as nine people are still missing in the explosion at the Sigachi Industries' pharma plant in Pashamylaram that claimed at least 40 lives and left 35 injured, and efforts are on to trace the missing people, District Superintendent of Police Paritosh Pankaj said. He said that 95% of DNA sample collection has been completed to ascertain identity of the dead. PTC/SR 12

**ACB:** Senior IAS officer Arvind Kumar appeared before the ACB in connection with the Formula e race case. For the third time, he was appearing before the ACB as he was facing allegations for transferring money in the case when he was

Special Chief Secretary to Municipal Administration and Urban Development (MA&UD) department during the BRS regime. Presently, he is working as Special Chief Secretary Revenue (Disaster Management) department. The ACB booked the case against him for transferring money without the consent of the Cabinet. The ACB has already questioned BRS working president KT Rama Rao (KTR) in the same case. PN 8

**IMD:** Telangana is likely to receive above-normal rainfall in July. According to the latest monthly forecast issued by the India Meteorological Department (IMD the forecast comes as a relief following the slow progress of monsoon in some parts of the State. According to IMD's monthly outlook, most parts of the country — including Telangana — are expected to witness normal to above-normal rainfall this month. The IMD has advised authorities to strengthen their early warning systems and disaster response infrastructure, particularly in districts with a history of waterlogging and erosion during heavy, IMD said. 8

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 3rd JULY, 2025**

**SDP:HR (Released at 16:42) PAGE NO: 02**

**DK ARUNA:** Bharatiya Janata Party (BJP) National Vice President and Mahabubnagar MP DK Aruna accused Congress party of misleading farmers by spreading false propaganda about a urea shortage in the state. In a strongly-worded statement, Aruna condemned both State government and BRS leaders for blaming the Centre and alleged that current fertilizer crisis was entirely due to the mismanagement and negligence of the State administration. Refuting the claims of a urea shortage, Aruna pointed out that the Central Government had already supplied more than the required quantity for the current Rabi season. Calling it "unethical" to blame the Centre, she said the Congress government was trying to deflect attention from its own failures. PN 10

**KONDA SUREKHA:** The internal discord within Telangana Congress deepened further with former MLC Konda Murali and Forest Minister Konda Surekha meeting AICC Telangana in-charge Meenakshi Natarajan in Hyderabad today. The couple is learnt to have submitted a 16-page letter to Natarajan highlighting what they described as disturbing developments within the State unit of the party.The meeting came days after her husband Murali appeared before TPCC Disciplinary Committee in response to a complaint by former Congress MLAs from erstwhile Warangal district. The MLAs had alleged that the former MLC made objectionable comments and interfered in matters pertaining to other constituencies. Speaking to

media persons after the meeting, Forest Minister Konda Surekha declined to comment on speculation that she might be dropped from the cabinet. PN 11

**TSSPDCL:** The Southern Power Distribution Company of Telangana (TSSPDCL) has developed an auto estimate software system for 33 kV new HT service applications to provide efficient and transparent services to its consumers swiftly. According to Chairman and Managing Director, TSSPDCL Musharraf Faruqui under this system after applying for a new HT service, the High Tension Consumer Service Connection system collects GIS coordinates and sends details directly to Chief Engineer (Commercial) at the company's corporate office through the SASA app. Once information reaches corporate office, an estimate is generated directly through SASA app. After estimate is approved, a demand notice is automatically generated and sent to the consumer via SMS and email. Speaking on the occasion, Musharraf Faruqui to facilitate new industries and software company managements, the company has introduced auto estimate software system for easier access to HT connections. PN12



**ULBs – CONFERENCE:** Lok Sabha Speaker Om Birla today inaugurated the first National Level Conference of Chairpersons of Urban Local Bodies in the States and Union Territories at International Centre for Automotive Technology, Manesar in Haryana. The theme of the two day Conference is - Role of Urban Local Bodies in Strengthening Constitutional Democracy and Nation Building. Speaking on the occasion, Lok Sabha Speaker Om Birla said Urban Local Bodies are one of the strongest pillar of democracy and added that strengthening these institutions will help fulfil the needs and aspirations of the people. He said it is the responsibility of everyone to strengthen democratic institutions of the country. Birla added, disruption and adjournment in the House in turn hurt the aspirations of the people.( **Byte- Om Birla**) NSD 11

**KHARGE:** All India Congress Committee (AICC) President Mallikarjun Kharge will be the chief guest at the village presidents' commemoration programme being organised by the Telangana Congress at Lal Bahadur Stadium in Hyderabad tomorrow. Addressing the media at Party's headquarters Gandhi Bhavan today, Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud said the event is expected to witness the participation of around 40,000 Congress leaders and workers, including village, mandal, and district presidents, Ministers, MLAs, MPs, and Corporation Chairpersons. Kharge will also address the gathering

under the theme Social Justice Samara Bheri and will give key directives to the village-level Congress presidents to strengthen the party at the grassroots. PN10

**CRICKET-IND ENG:** In Cricket, India have strengthened their position against hosts England in the second Test of Anderson-Tendulkar Trophy with a commanding batting display on Day 2. The visitors were______ for _______ a short while ago. Captain Shubman Gill's unbeaten century and a gritty half-century from Ravindra Jadeja has reinforced India's strong position. The visitors ended the morning session in complete control, frustrating England's bowlers with a century partnership that has pushed the match firmly in India's favor. Despite aggressive field settings and rotation of bowlers, Ben Stokes and Co. found no breakthrough.Earlier, India resumed at the overnight score of 310 for 5. NSD 9



**GOVERNOR:** A team of the Centre's 'Mission Karmayogi' visited Telangana to further shape capacity building plans for the state's civil servants, an official statement issued today said. The team of Capacity Building Commission and Karmayogi Bharat called on Telangana Governor Jishnu Dev Varma in Hyderabad. The National Programme for Civil Services Capacity Building or Mission Karmayogi was launched in September 2020 to foster the civil servants' capacity building. It also envisions a future-ready civil service rooted in the Indian ethos with a global perspective. PN 6

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at MANY places over Telangana. Heavy Rainfall is very likely to occur at isolated places in Asifabad, Mancherial, Jayshankar Bhupalapally districts of Telangana. A yellow alert has been issued. Thunderstorms accompanied with Lightning Very likely to occur at isolated places in all districts of Telangana. PN

**ADD ACB:** The Senior IAS office was questioned for more than six hours by ACB authorities. His statement was also recorded.

**HEADLINES**

1. CM
2. The expert committee constituted by the Telangana government to investigate the explosion in a pharma factory at Pashamylaram in Sangareddy district begins its investigation today.
3. Lok Sabha Speaker Om Birla says strengthening Urban Local Bodies institutions will help fulfil the needs and aspirations of the people.

4. Senior IAS officer Arvind Kumar appears before the Anti Corruption Bureau in connection with the Formula e- race case.

**ORDER**

CM – EXPLOSION – ULBs CONFERENCE –DK ARUNA- GOVERNOR -

**BREAK**

KONDA SUREKHA – TSSPDCL – ACB – IMD – WEATHER – CRICKET – OTHER ITEMS IFANY..